క్లుప్తంగా

ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి



కొనుగోలు కేంద్రంలో ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

అర్వపల్లి : రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి రావి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుంచమర్తి, అర్వపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి మాట్లాడారు. ధాన్యంలో మట్టిపెళ్లలు, బెరుకులు లేకుండా తూర్పార పట్టాలన్నారు. 17శాతం వరకు తేమ ఉంటె వెంటనే కొనుగోలు చేస్తామన్నారు. ఆయన వెంట ఏఈఓలు శోభారాణి, నేరెళ్ల సత్యం, వీఓఏలు కృష్ణకుమారి, సుజాత, సెర్ఫ్ కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి నివారణకు చర్యలు



లక్ష్మాపురంలో బోర్ ఫ్లెషింగ్ చేయిస్తున్న అధికారులు

నాగారం : వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అధికారులు మండలంలోని లక్ష్మాపురం, మేగ్యాతండా, శాంతినగర్ గ్రామాల్లో బుధవారం బోర్ల మరమ్మతులు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీఓ ధార శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పైపులైన్ లీకేజీలు, హ్యాండ్ బోర్ల మరమ్మతులు, బోర్ల ఫ్లెషింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, పంచాయతీ కార్యదర్శులు గోపి, వీరేందర్ తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బు ఎరకు ఆశ పడితే మరో ఐదేళ్ల వరకు మోసపోవడం ఖాయమని జైభారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు దుస్సా రామ్మూర్తి అన్నారు. బుధవారం పట్టణంలో ఓటు అమ్ముకోవద్దు, డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకుంటే బతికి ఉన్న శవంతో సమానమనే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేసే అభ్యర్థుల నైతిక ప్రవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని చూసి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీను నాయక్, వెంకన్న, చాంద్‌పాషా, రాంప్రభు, బ్రహ్మం, వీరేష్‌నాయక్, మహేష్, సోమకృష్ణ, శంభయ్య, కోటయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా అభిషేక్‌రెడ్డి



సామ అభిషేక్‌రెడ్డి

అర్వపల్లి : భువనగిరి పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా జాజిరెడ్డిగూడెం మండలం కోడూరుకు చెందిన సామ అభిషేక్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ ఇన్‌చార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ శ్రేణులు అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. శాసనసభ ఎన్నికల మాదిరిగానే మంచి మెజార్టీ రావడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

అభిషేక్‌రెడ్డి నియామకంపై హర్షం

తుంగతుర్తి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ కోడూరుకు చెందిన సామ అభిషేక్‌రెడ్డి నియామకం పట్ల యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నిద్ర సంపత్ నాయుడు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు.

పశువైద్య శిబిరం



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

అర్వపల్లి : మండల పరిధిలోని అర్వపల్లిలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 150పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి బి.అర్జున్, సిబ్బంది యాదగిరి, యాకయ్య, పాడిరైతులు పాల్గొన్నారు.

రమణీయం.. రాములోరి కల్యాణం

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదాంత భజన మందిరంతో పాటు అలంకార్ చౌరస్తా, విద్యానగర్ చౌరస్తా, శ్రీరామ్‌నగర్ కాలనీ, అంబేద్కర్ శ్రీరామాలయం, 36వవార్డులో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంప్రదాయ ప్రకారం స్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో శ్రీరామనవమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయంలో నిర్వహించిన శ్రీసీతారాముల కల్యాణంలో కలెక్టర్ ఎస్.వెంకటరావు పాల్గొని పూజలు నిర్వహించారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీలో ఆర్య వైశ్య సంఘం, పాత గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తిరుమలగిరిలోని మార్కెట్‌యార్డు, పాత గ్రామంలో నిర్వహించిన కల్యాణంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెలిశాల గ్రామంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో సామ ఆంజనేయులు, శెర్విరాల సుధాకర్, రాపాక సోమేష్, ఈశ్వరయ్య, సంకెపల్లి నర్సింహారెడ్డి, వెంకన్న, ఉపేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, సుంకరి జనార్దన్, పేరాల వీరేష్, పాలకుర్తి రాజయ్య, జమ్మిలాల్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆకునూరి పాండురంగారావు, పాలకుంపల్లి పూర్ణచందర్‌రావు, హరిప్రసాద్, యల్కపల్లి భిక్షం, ప్రగఢ నర్సింహారావు, శ్రీధర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి, తిమ్మాపురం, కుంచమర్తి, లోయపల్లి, కాసర్లపహాడ్, కోడూరు, అడివెంల తదితర గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. లోయపల్లిలో జరిగిన వేడుకలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో నిర్వాహకులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



సూర్యాపేట : వేదాంత భజన మందిరంలో కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దంపతులు, బడుగుల లింగయ్య యాదవ్ తదితరులు



తిరుమలగిరిలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్, నాయకులు, నిర్వాహకులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చెట్లముకుందాపురం, అనంతారం, అన్నారం, దోసపహాడ్, మహ్మదాపురం, పొట్లపహాడ్, చీదెళ్ల, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం రాములోరి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. రెండో భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని మిర్యాలతో పాటు బిక్కుమళ్ల, మాచనపల్లి, చిల్పకుంట్ల, ఎర్రపహాడ్, సింగారం, వెంకెపల్లి గ్రామాల్లో రాముల వారి కల్యాణాన్ని వేదపండితుల మంత్రోత్సవాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మిర్యాల దేవాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయా దేవాలయ కమిటీ చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు, భక్తుల, అధికారులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలను భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని మాచిరెడ్డిపల్లి, పస్తాల, పసునూర్, లక్ష్మాపురం, విజయ్‌నగర్ కాలనీ, వర్ధమానుకోట, ఈటూరు గ్రామాల్లోని సీతారామచంద్రస్వామి, శ్రీభక్తాంజనేయ స్వామి, రామాంజనేయస్వామి, వీరాంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాచిరెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, భక్తులు పసుపులేటి వెంకట్‌రెడ్డి, శీల కృష్ణమూర్తి, దేశగాని నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సామేల్

నాగారం : మండల కేంద్రంలో బుధవారం జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, సాయికుమార్, బయ్యం వెంకన్న, కర్ణాకర్, అంజయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంతో పాటు కొత్తగూడెం, కర్విరాల, అన్నారం, వెలుగుపల్లి, వెంపటి రావులపల్లి గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు భక్తులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. తుంగతుర్తిలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఆయన తనయుడు ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు కాటూరి రామచార్యులు, శంకరమంచి శేషశర్మ, నాయకులు పెండెం రాంమూర్తి, ఓరుగంటి సత్యనారాయణ, అజయ్, రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో అన్నదానం

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులు అంబరీష ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకన్న, నాగరాజు, అంజయ్య, భక్తులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి

మద్దిరాల : ప్రతిఒక్కరూ దైవభక్తి కలిగిఉండాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లిలో శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, రేట్నేని శ్రీనివాస్, ముక్కాల అవిలమల్లు, మోడెం వెంకన్న, తోట రమేష్, హమీద్, వినోద్, నర్సింహ, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



దురాజ్‌పల్లి (సూర్యాపేట) : రామాలయంలో పూజలు చేస్తున్న కలెక్టర్ వెంకటరావు



నూతనకల్ : మిర్యాలలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



నాగారం : శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్



ఆత్మకూర్(ఎస్) : కల్యాణం సందర్భంగా తాళిబొట్టును భక్తులకు చూపుతున్న అర్చకుడు



భానుపురి (సూర్యాపేట) : విద్యానగర్‌లో..



పెన్‌పహాడ్ : దోసపహాడ్‌లో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



తుంగతుర్తి : కల్యాణంలో పాల్గొన్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో కల్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు



అర్వపల్లి : లోయపల్లిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



సూర్యాపేట : వేడుకలకు హాజరైన వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, చౌటుప్పల్ ఆర్డీఓ జగన్నాథరావు



నాగారం : లక్ష్మాపురంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో..



మద్దిరాల : గుమ్మడవెల్లిలో శ్రీసీతారాముల కల్యాణం..



భానుపురి (సూర్యాపేట) : 16వవార్డులో..



సూర్యాపేట : అలంకార్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం



సూర్యాపేట : కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



సూర్యాపేట : కల్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

ఘనంగా సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుక



సర్వోత్తమ్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న తండ్రి దామోదర్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తనయుడు, ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్‌రెడ్డి కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి



మాట్లాడుతున్న కడియం కుమార్

నాగారం : భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్నతనం నుంచే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితుడై నిరంతరం, నిజాయితీగా ప్రజల పక్షాల పోరాడుతున్న వ్యక్తి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పేద ప్రజల సమస్యలపై, నిరుద్యోగుల సమస్యలపై పోరాడిన వ్యక్తి జహంగీర్ అని అన్నారు. దేశంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి పోషించిందన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గుడపూడి వెంకటేశ్వర్లు, మారయ్య, వెంకన్న, కడె భిక్షం, దేవరకొండ వెంకన్న, పద్మ, స్వరూప, మల్లమ్మ తదితరుల పాల్గొన్నారు.

స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చెరకు రసం పంపిణీ

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం పాదచారులకు చెరకు రసం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవ సలహాదారుడు పైడిమర్రి సత్యబాబు, అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావులు మాట్లాడుతూ స్వర్ణభారతి ట్రస్ట్ చేపట్టే సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకొచ్చి సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దాత చంద్రా వెంకటేశ్వరరావు, చెన్నకేశవరావు, సాంబశివరావు, రామారావు, వెంపటి పద్మ, మధు, హైమావతి ఉన్నారు.

బంగారు యజ్ఞోపవీతం బహూకరణ

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామివారికి హుజూర్‌నగర్‌కు చెందిన నారపరాజు శ్రీనివాసరావు-అనురాధ దంపతులు బుధవారం రూ.లక్ష విలువ గల బంగారు యజ్ఞోపవీతాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అనువంశికంగా సీతారాముల కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలి

పాలకవీడు : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి, మేళ్లచెరువు, పాలకవీడు మండలాల్లో పోడు భూములు సాగు చేస్తున్న రైతుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. అనేక ఏళ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి పట్టాలు అందజేయాలన్నారు.

కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన 200మంది బీఆర్‌ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అరాచకాలు పెరగడంతో పాటు ప్రతిపక్ష పార్టీల నాయకులను ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రతి పేద వాడికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసిన బీఆర్‌ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిషేధిస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, గోరుగంటి రాంచందర్‌రావు, ఇరుగు కిరణ్, అనంతుల శ్రీను, పన్నాల మల్లారెడ్డి, పసుల అశోక్ యాదవ్, రమేష్, మధు, రఘు పాల్గొన్నారు.



నూతనకల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

సమస్యల పరిష్కారానికి కృషి

అర్వపల్లి : గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. జెడ్పీహెచ్‌ఎస్ నుంచి రామాలయం వరకు సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఇతర సమస్యలను పరిష్కారించాలని నాయకులు కోరగా ఎన్నికల తర్వాత పరిష్కరిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, శిగ నసీర్‌గౌడ్, సామ అభిషేక్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

తోరణం నిర్మాణం అభినందనీయం



ఆలయం వద్ద తోరణాన్ని ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

తుంగతుర్తి : ఆలయానికి తోరణ నిర్మాణం చేయడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓరుగంటి సత్యనారాయణ, తాటికొండ సీతయ్య అన్నారు. మండలంలోని వెంపటి గ్రామంలో శ్రీగణేష, శ్రీసీతారామ (పట్టాభిషేక) సతీసమేత, శ్రీఉమామహేశ్వర సమేత దేవాలయ తోరణ నిర్మాణం గ్రామానికి చెందిన తల్లాడ వెంకటనర్సయ్య లక్ష్మమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు తల్లాడ నారాయణ-ధనలక్ష్మి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రూ.6లక్షలతో ఏర్పాటు చేసిన తోరణాన్ని బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకురాలు దాయం ఝాన్సీరాజిరెడ్డి, అబ్బగాని సత్యనారాయణ, మూల సుధాకర్‌రెడ్డి, సగ్గం నర్సయ్య, తునికి సాయిలు, ఈగ దయాకర్, ఈగ నాగన్న, తల్లాడ సురేష్, శ్రీను, శేఖర్, రమేష్, సంజీవరెడ్డి, కటికిరెడ్డి వెంకన్న, కొండ వెంకన్న, రాజయ్య, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.